ప్రజాశక్తి

శనివారం 17 ఫిబ్రవరి 2024 8 పేజీలు


గుంటూరు


పల్నాడు





గుంటూరులో నిరసన ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, నరసరావుపేట ప్రదర్శనలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్ కుమార్

గ్రామం, పట్టణం.. నిరసన గళం..

- రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్
- గ్రామాల్లో బంద్, మద్దతుగా పట్టణాల్లో నిరసన ప్రదర్శనలు

ప్రజాశక్తి - గుంటూరు, నరసరావుపేట

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక దేశవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం చేపట్టిన గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె గుంటూరు, పల్నాడు జిల్లాల్లో జయప్రదమైంది. గుంటూరు నగరంలో కార్మిక సంఘాలు, రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక శంకర్ విలాస్ సెంటర్ నుండి లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకూ నిర్వహించిన ఈ ర్యాలీలో వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్‌డిఓ కార్యాలయం మీదుగా మోర్ సెంటర్ వరకూ తిరిగి మున్సిపల్ కార్యాలయం వరకూ వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన చేశారు. గుంటూరులో ప్రదర్శన అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సభలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజి, ఎఫ్‌టియు నాయకులు యు.గనిరాజు, ఏరువాక రైతుకూలీ సంఘం నాయకులు యు.నాగేశ్వరరావు ప్రసంగించారు. ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దొడ్డిదారిన వ్యవసాయ నల్ల చట్టాలు అమలు చేయాలని చూస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ పరిశ్రమలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్ట పూనుకుందని మండిపడ్డారు. రాజ్యాంగ విలువలకు, సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తోందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్‌లో తెచ్చిందని, మరోవైపు కార్పొరేట్లకు రూ.లక్షల కోట్ల రాయితీలు ఇస్తున్నారని మండిపడ్డారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకూ కనీస మద్దతు ధర చట్టం చేయాలని, కేరళ తరహాలో రైతులకు రుణ ఉపశమన చట్టం చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉపాధి హామీకి బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు కేటాయించి, ఏడాదిలో 200 రోజులు పని కల్పించాలని, రోజువారీ వేతనం రూ.600లకు పెంచాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లును, స్మార్ట్ మీటర్ల ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని కోరారు. భూ హక్కు చట్టం 27/23ను రద్దు చేయాలని, చుక్కల భూములు, బంజరు భూములకు పట్టాలు ఇవ్వాలని, రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్ర పంటల బీమా పథకం ప్రవేశపెట్టాలని, సాగులో ఉన్న కౌలు రైతులకే పరిహారం, బీమా సౌకర్యాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బి.ముత్యాలరావు, ఎన్.బ్రహ్మయ్య,

2లో



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

శుద్ధమైన నీటిని సరఫరా చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

వాంతులు, విరోచనాలతో ప్రజలు ఇబ్బంది పడకుండా అవసరమైన పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు చేపట్టి శుద్ధమైన నీటిని సరఫరా చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ, మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, జిఎంసి అధికారులు, ఫుడ్‌సేఫ్టీ అధికారులు, ప్రభుత్వ ల్యాబ్‌ల అధికారులతో నగర కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్‌లో సమీక్షించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ డీహైడ్రేషన్‌కు వెళ్లి డయాలసిస్ స్టేజీకి కొద్దిమంది వెళ్లి వున్నారని, పెద్ద వయస్సు వారని, వారు బయట మందులు వాడడం వల్ల ఆ పరిస్థితి అని చెప్పారు. ఆసుపత్రిలో ఐదు డయాలసిస్ యూనిట్లు ఉన్నాయన్నారు. వాంతులు, విరోచనాలతో ఆసుపత్రిలో చేరిన వారు పూర్తిగా కొలుకునే వరకూ జాగ్రత్తగా చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. ఇంటింటి సర్వే నిర్వహణకు వైద్యారోగ్యశాఖ, సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇంటింటి సర్వే బృందాలు ప్రతి ఇంటికీ వెళ్లి అవగాహన కల్పించడంతోపాటు, అస్వస్థతగా ఉన్నవారిని సమీప వైద్యశాలలకు తరలించాలన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని క్లోరినేషన్ చేసి అందిస్తున్నామని జిఎంసి అధికారులు తెలిపారు. సమావేశంలో వైద్యారోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ శోభారాణి, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

నేడు, రేపు గుంటూరు జిల్లా బాలోత్సవం పే 8

డయేరియాతో మరొకరు మృతి?

ఇతర కారణాలతోనే మరణించాడంటున్న వైద్యులు



వార్త మెయిన్‌లో

జిజిహెచ్‌లో 52 మందికి చికిత్స

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

డయేరియాతో బాధపడుతూ గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో శుక్రవారం సాయంత్రం వరకు 52 మంది చికిత్స పొందుతున్నారు. గత వారం రోజుల్లో వాంతులు, విరోచనాలతో మొత్తం 187 మంది చికిత్సకు వచ్చారు. 135 మంది డిశ్చార్జి అయ్యారు. శుక్రవారం కొత్తగా నలుగురు చేరారు. అందరి ఆరోగ్యం నిలకడగా ఉండడంతోపాటు ఆస్పత్రికి వచ్చేవారి సంఖ్య క్రమేణా తగ్గుముఖం పడుతోందని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

నాణ్యతకు నీళ్లు..!

- నీటి వ్యాపారంపై కొరవడిన నియంత్రణ
- వాటర్ టిన్నుల నీటిలోనూ నాణ్యతలేమి
- ఒక ప్లాంట్ నీటిలో క్లెబెసిల్లా బ్యాక్టీరియా ఉన్నట్లు నిర్ధారణ
- చర్యలపై కార్పొరేషన్ అధికారులు మల్లగుల్లాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరులో మినరల్ వాటర్ ముసుగులో టిన్నులలో సరఫరా చేస్తున్న తాగునీటిలో కూడా బ్యాక్టీరియా ఉన్నట్టు ఇటీవల స్థానిక మెడికల్ కళాశాల పరీక్షా కేంద్రం నిర్ధారించింది. గుంటూరులో డయేరియా ప్రభలిన నేపథ్యంలో కార్పొరేషన్‌లో సరఫరా చేస్తున్న నీరు కలుషితం అయినట్టు విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో మున్సిపల్ కుళాయి నీటిని, మినరల్ వాటర్ పేరుతో సరఫరా చేస్తున్న వాటర్ టిన్నులలో ఉన్న నీటిని పరీక్షా కేంద్రాలకు పంపారు. నగరంలోని 10 ప్రాంతాల్లోని మినరల్ వాటర్ పేరుతో సరఫరా చేస్తున్న నీటి క్యాన్‌లను పరిశీలించారు. వీటి నమూనాలను పరీక్షా కేంద్రానికి పంపగా స్థానిక కాకుమాను వారితోటకు చెందిన బ్లూడ్రాప్స్ వాటర్ ప్లాంట్ సరఫరా చేసిన నీటిలో క్లెబెసిల్లా అనే బ్యాక్టిరీయా ఉన్నట్టు నమూనా పరీక్షల్లో నిర్ధారించారు. 100 ఎంఎల్ నీటిలో 21 శాతం క్లెబ్‌సిల్లా బ్యాక్టిరీయా ఉన్నట్టు కనుగొన్నారు. ఈమేరకు కార్పొరేషన్ అధికారులకు రెండోరోజులో క్రితం నివేదిక అందింది. ఈ నివేదికను కూడా అధికారులు అత్యంత గోప్యంగా



ఉంచారు. ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు.

గుంటూరులో దాదాపు 200 వాటర్ ప్లాంట్స్ ఉన్నాయి. ఒక్కోప్లాంట్ నుంచి రోజుకు 300 నుంచి 500 టిన్నుల వ్యాపారం జరుగుతోంది. టిన్నుల ధర రూ.15 నుంచి రూ.30 వరకు తీసుకుంటున్నారు. వీటిపై నియంత్రణ లేదు. రెవెన్యూ, మునిసిపల్, పబ్లిక్ హెల్త్, వైద్య ఆరోగ్య శాఖ, ఆహార నియంత్రణ, కార్మిక, పరిశ్రమల శాఖల అధికారుల పర్యవేక్షణ ఉండాలి. వీరిపై నియంత్రణ విషయంలో ఎవరికి వారు తమకు సంబంధం లేదని తప్పించుకుంటున్నారు. వీటిల్లోకొన్ని శాఖల అధికారులు వాటర్ ప్లాంట్ నిర్వాహకుల నుంచినెలవారీ మామూళ్లు తీసుకుంటూ వీటి వ్యాపారానికి సహకరిస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలో

2లో

నాణ్యతకు నీళ్లు..!

(మొదటి పేజీ తరువాయి)

శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తమది కేవలం ట్రేడ్ లైసెన్సులు ఇవ్వడం వరకేనని చేతులు దులుపుకొంటున్నారు. ట్రేడ్ లైసెన్సులుఇచ్చే సందర్భంలోనే భారీగా దండుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు. ఆహార నియంత్రణ అధికారులు వీటిని తనిఖీ చేయడానికి తమ వద్ద సిబ్బందిలేఉరంటున్నారు. వైద్యారోగ్యశాఖ అధికారులు వీటిని పర్యవేక్షించాల్సింది స్థానిక సంస్థలేనని చెబుతున్నారు.

ఎప్పటికప్పుడు గుంటూరులో కార్పొరేషన్ పరిధిలో డయేరియా కేసులు రావడం, పైపులైన్లు లీకేజి సమస్యలు ఉత్పన్నం కావడం, నీటి కాలుష్యంపై వివిధ తరగతుల్లో జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో తాగునీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. మినరల్ వాటర్ పేరుతో సాధారణ బోరునీటిని పలు మార్లు శుభ్రపరిచి అధిక రోజులు నిల్వ ఉండేందుకు కెమికల్ పౌడర్ కలిపి విక్రయాలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. వాటర్ టిన్నుల శుభ్రతలో కొన్ని చోట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం, వాటర్ ప్లాంట్లు పరిసరాలు శుభ్రత లేకపోవడం, ఇతర వ్యాపారులతో పాటు టిన్నులలో నీటిని నింపే ప్రక్రియ చేపట్టడం తదితర కారణాలతో పూర్తిస్థాయిలో నీటి శుభ్రత ఉంటుందన్న గ్యారంటీ లేకుండా పోయింది. అయినా మినరల్ అనే ముసుగులో పలు మార్లు శుభ్రపరిచిన నీటిని కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ఇళ్లల్లో కూడా టిన్నుల వినియోగం ఎక్కువగా జరుగుతోంది. వీటిపై నియంత్రణ ఎవరిదీ అనే అంశంపై ఆయా శాఖ అధికారులు ఒకరిపై మరొకరు చెప్పుకుంటున్నారు.మొత్తం 200కి పైగాఉన్న ప్లాంట్లలలోనీటి నాణ్యత, బ్యాక్టీరియా రహిత పరిస్థితులు ఉన్నాయా లేవా అనే అంశంపై నమూనాలు సేకరించి పరీక్షలకు పంపాలని నగరపాలక సంస్థ అధికారులు యోచిస్తున్నారు.

19వ తేదీ నుంచి నాటకోత్సవాలు

ప్రజాశక్తి - తెనాలి : వైయస్సార్ నాటక కళాపరిషత్ జాతీయస్థాయి తతీయ ఆహ్వాన నాటిక పోటీలు ఈనెల 19 నుంచి ప్రారంభం కానున్నాయని పట్టణ రంగస్థలం కళాకారుల సంఘం కార్యదర్శి జి సుబ్బారావు, ప్రఖ్య చిల్డ్రన్ ఆర్ట్ థియేటర్ అధ్యక్షులు ఆరాధ్యుల కన్నా వెల్లడించారు. స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఆహ్వాన నాటిక పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఎమ్మెల్యే ఎ.శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే నాటకోత్సవాల తొలిరోజు కార్యక్రమాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని, ఎమ్మెల్సీ ఎల్.అప్పిరెడ్డి, పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొంటారన్నారు. గుడిబండ చిన వెంకటరెడ్డి, బూరెల నాంచారమ్మకు వైయస్సార్ జీవిత సాఫల్య పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. 22న నాటకోత్సవాలు ముగుస్తాయన్నారు. కార్యక్రమంలో ఎ.లక్ష్మణశాస్త్రి, పి.వెంకట కోటేశ్వరరావు, యామిని, వై.లక్ష్మి, కె.వెంకటేశ్వరరావు, టి.హేమంత్ కుమార్, వి.వెంకటేశ్వరరావు, డి.కృష్ణారావు పాల్గొన్నారు.

పివి నరసింహారావుకు భారతరత్నపై హర్షం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : పివి నరసింహారావు తెచ్చిన సంస్కరణలు తెలుగు జాతికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టాయని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న ప్రకటించిన సందర్భంగా శుక్రవారం పివి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

ఆచార్య ఎన్జీ రంగాకు భారతరత్న ఇవ్వాలి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ : ఆచార్య ఎన్జీ రంగాకు భారతరత్న ఇవ్వాలనిమాజీ సుప్రీంకోర్టు అడ్వకేట్ అనిల్ నోరియా డిమాండ్ చేశారు. ఆచార్య ఎన్జీ రంగా ట్రస్ట్, ప్రాణధార ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక నిడుబ్రోలు గోభూమి వద్ద శుక్రవారం రైతు సదస్సు ఆచార్య ఎన్జీరంగా మనవడు రామినేని కిషోర్ అధ్యక్షతన జరిగింది. అనిల్ నోరియా మాట్లాడుతూ ఆఫ్రికా ఖండంలోని కెన్యా, గనా దేశాలకు స్వాతంత్ర్యం రావటంలో ఆచార్య ఎన్జీ రంగా పరోక్ష పాత్ర ఉందన్నారు. మహాత్మా గాంధీ మొదటి సహాయ నిరాకరణ ఉద్యమంలో తొలుత గుజరాత్‌లోని రెండు ప్రాంతాలు, గుంటూరు జిల్లాలోని 100 గ్రామాల ప్రజలు పాలుపంచుకున్నట్లు బ్రిటిష్ వైస్రాయ్ 1921లో లేఖ పూర్వకంగా రాశారని చెప్పారు. కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులు జె.రామారావు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం విడనాడాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఏపీ జెఎసి పిలుపు మేరకు ఉద్యోగుల ఆందోళనలో భాగంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో ధర్నా నిర్వహించారు. గుంటూరు జిల్లా ఏపీ జేఏసీ అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిరంకుశ వైఖరి విడనాడి, తక్షణం ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని, కాంట్రాక్టు ఉద్యోగుల సేవలను తక్షణం క్రమబద్ధీకరణ చేయాలని, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పాత స్లాబులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం ఉదతం చేస్తామన్నారు. జిల్లా కన్వీనర్ శెట్టిపల్లి సతీష్‌కుమార్ మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎస్ రద్దుచేసి ఉద్యోగులు అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయిలు తక్షణమే చెల్లించాలని, 12వ పిఆర్సికి సంబంధించి తాత్కాలిక భతి 30శాతం విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీజిఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.నాగూర్‌షరీఫ్, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూచిపూడి మోహనరావు, జిల్లా అధక్షులు పూర్ణచంద్రారెడ్డి, ఎపిఎన్‌జిఒ జిల్లా సంయుక్త కార్యదర్శి ఎ.శ్యాంసుందర్, మహిళా సంయుక్త కార్యదర్శి కె.శివజ్యోతి, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రభుదాస్ పాల్గొన్నారు.



గుంటూరులో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన

గ్రామం, పట్టణం.. నిరసన గళం..

(మొదటి పేజీ తరువాయి)

జివి.సురేష్, అంజిబాబు, ఎం.రవి, డెన్నిస్ రాయి, సాంబశివరావు, అబ్దుల్ సలీం, మాల్యాద్రి, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు. నరసరావుపేటలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు, ఎఐకెఎస్ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు రెడ్ బాష, కెఎన్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ మాట్లాడారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని హామీనిచ్చిన మోడీ వాస్తవంలో రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితిని తెచ్చారని విమర్శించారు. రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో మూడ్రోజులుగా ఆందోళన చేస్తుంటే వారిని టెర్రరిస్టుల్లా చూస్తున్నారని, ఢిల్లీలోకి రానీయకుండా బ్యారికేడ్‌లు, రోడ్లపై మేకులతోపాటు రైతులపై లాఠీఛార్జి, బాష్పవాయువు ప్రయోగానికీ తెగబడుతోందని మండిపడ్డారు. ఎంత నిర్బంధం విధించినా పోరాటం ఆగదన్నారు. వ్యవసాయాన్ని, రైతులను విస్మరిస్తే బ్రిటీష్ కాలం నాటి కరువు పరిస్థితులు తలెత్తుతాయని హెచ్చరించారు. ఆ దుస్థితికి దేశాన్ని తీసుకెళ్లాలని చూస్తే ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. నిత్యావసరాల ధరలను అదుపు చేయాలని, పంటలకు మద్దతు ధరలు కల్పించాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. రైతులు, ప్రజల కష్టాన్ని దోచుకుని అదాని, అంబానీలకు దోచిపెట్టే విధానాలను అమలు చేస్తున్న ప్రభుత్వాలను గద్దె దించేందుకు ప్రజలంతా ఐక్యమవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ డి.శివకుమారి, పిడిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ఎబిఎంఎస్ నాయకులు అంజమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగేశ్వరరావు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు హుస్సేన్, సిఐటియు జిల్లా కార్యదర్శి షేక్ సిలార్ మసూద్, టి.పెద్దిరాజు, చైతన్య గ్యాస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏడుకొండలు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఎఐతో సూపర్ పవర్‌గా ఎదిగే అవకాశం : వీసీ

ప్రజాశక్తి - ఎఎన్‌యు : మిషన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధిలో ఆధిపత్యం చెలాయించే ఏ దేశమైనా భవిష్యత్తులో సూపర్ పవర్‌గా నిలుస్తుందని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసీ పి.రాజశేఖర్ అన్నారు. బోటనీ అండ్ మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో మిషన్ లెర్నింగ్ అడ్వాన్సస్ ఇన్ మైక్రో బయాలజీ అనే అంశంపై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ శుక్రవారం ప్రారంభమైంది. కార్యమ్రకాన్ని ప్రారంభించిన వీసీ మాట్లాడుతూ శరీరం యొక్క దీర్ఘకాలిక అన్వేషణ, మానవత్వం యొక్క కాలానుగుణ పరిణామం, మనస్సు బ్లాగింగ్ అంశాలు శాస్త్రీయ సమాజాన్ని సాంస్కృతికంగా, సామాజికంగా ఆధిపత్యం చేయడానికి కేంద్రాలుగా ఉన్నాయని చెప్పారు. వర్క్‌షాప్ డైరెక్టర్ డాక్టర్ ఎ.అమృతవల్లి మాట్లాడుతూ జీవశాస్త్ర పరిశోధనలు మిషన్ లెర్నింగ్, కృత్రిమ మేధస్సు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆమె రూపొందించిన మిషన్ లెర్నింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో జీవశాస్త్రంలో పరిశోధన పురోగతి హ్యాండ్ బుక్‌ను వీసీ ఆవిష్కరించారు. ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపల్ ఈ. శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ప్రసాద్, ప్రొఫెసర్ కె.గంగాధర్‌రావు, కె.మల్లికార్జున, డాక్టర్ జె.మాధవి పాల్గొన్నారు.

కరెన్సీనోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

27 గుంటూరులో దీక్షకు ప్రజా సంఘాల సన్నద్ధం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : కరెన్సీనోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న గుంటూరు కలెక్టరేట్ వద్ద దీక్ష నిర్వహిస్తున్నట్టు వివిధ సంఘాల నాయకులు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన సమతి జాతీయ అధ్యక్షులు కాల్వ రవి దీక్ష చేయనున్నారని చెప్పారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్ముూరి కనకారావు, వివిధ సంఘాల నాయకులు అడపా మోహన్ మాదిగ, రాజసుందరబాబు, గుజ్జర్లపూడి చార్వాక తదితరులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫొటోను రిజర్వు బ్యాంకు కరెన్సీనోట్లపై ముద్రించాలని, ఈ మేరకు అన్ని రాజకీయపార్టీలు వచ్చే ఎన్నికల్లో తమ మేనిఫెస్టోలలో అంశాన్ని ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం అంబేద్కర్ ఆశయ సాధన సమితి, ఆంధ్ర ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జరిగే దీక్షకు రాష్ట్రం నలమూలల నుంచి దళిత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు.



అమరావతి పింఛను పెంపు ఎన్నికల ఎర

ప్రజాశక్తి - తుళ్లూరు

అమరావతి సామాజిక పింఛనును రూ.2,500 నుంచి రూ.5 వేలకు పెంచుతామంటూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చెప్పడాన్ని ఎన్నికల ఎరగా రాజధాని రాజధాని ప్రాంతంలోని దళితులు, టిడిపి నాయకులు అభివర్ణించారు. 'నిన్ను నమ్మం..మళ్లీ మోసపోం జగన్..' అంటూ శుక్రవారం స్థానిక బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఐదేళ్లు పట్టించుకోకుండా ఎన్నికల ముందు పింఛను పెంచుతామని చెప్పడం మరోసారి దళితులను మోసం చేయడానికేనని విమర్శించారు. ఫించన్ పెంపు హామీ ఇచ్చిన రోజునుంచి ఇప్పటివరకు భూమిలేని నిరుపేదలకు ఒక్కొక్కరికి ప్రభుత్వం రూ. లక్షా 44 వేలు చెల్లించాలిక్స ఉంటుందన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే సుచరిత రాజధానిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో చిలకా బసవయ్య, మేరిగ నాగేశ్వరరావు, చేకుర్తి రవి, తలతోటి సురేంద్ర, జె.ఏడుకొండలు, అంకం సువర్ణకమల, టిడిపి నాయకులు ధనేకుల సుబ్బారావు, దామినేని శ్రీనివాసరావు, కాటా అప్పారావు, చిన్నా పాల్గొన్నారు.



న్యాయవాద గుమస్తాల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - తెనాలి : న్యాయవాద గుమస్తాల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవమైనది. కోర్టు ఆవరణలో నూతన కార్యవర్గాన్ని శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మందలపు వేణుగోపాలరావు అధ్యక్షతన అభినందించారు. గౌరవ అధ్యక్షులుగా లక్కరాజు మురళి, అధ్యక్ష, కార్యదర్శులుగా బి సాగర్, ఎం.రత్నబాబు, ఉపాధ్యక్షులుగా షేక్ సలీల, జాయింట్ సెక్రటరీగా వై.శ్రీనివాస చక్రవర్తి, కోశాధికారిగా జె.నాగేశ్వరరావు, వర్కింగ్ కమిటీ సభ్యులుగా డి.భాస్కరరావు, ఎం.ప్రభుదాసు, పి.చంద్రశేఖర్, కె.ప్రసాదరావు, పి.నరసింహారావు, కె.యోనా ఎన్నికయ్యారు.

ఎన్నికలకు సన్నద్ధం కావాలి

ప్రజాశక్తి - తెనాలి : ఎన్నికల సమయం ఆసన్నమైందని, అధికార బలంతో వైసిపి చేసిన దుర్మార్గాలను ప్రజలకు తెలియచెప్పేందుకు సిద్ధం కావాలని శ్రేణులకు మాజీ మంత్రి అలపాటి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. పట్టణంలోని 33, 34 వార్డుల్లో శుక్రవారం నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ వాగ్దానాలను నెరవేర్చటంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అన్ని వర్గాలను ప్రభుత్వం వేధింపులకు గురిచేసిందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు, దౌర్జన్యాలతో కప్పిపుచ్చే ప్రయత్నం చేసిందని విమర్శించారు. సీనియర్ నాయకులు చల్లా పుల్లారావు, ఎం.గంగా, డాక్టర్ వి.శేషగిరిరావు, టి.హరిప్రసాద్, ఖుద్దూస్ పాల్గొన్నారు.

'డీఎస్పీ బదిలీ వివక్షపూరితం'

ప్రజాశక్తి - తెనాలి : అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా వ్యవహరించకపోవడంతోనే డీఎస్పి జనార్ధనరావు బదిలీకి గురయ్యారని శ్రీ కృష్ణదేవరాయ కాపు జాయింట్ యాక్షన్ కమిటీ ఆరోపించింది. స్థానిక సంఘ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన పలువురిపై ఉన్న రౌడీ షీట్లు ఎత్తివేయాలని డీఎస్పీపై ఒత్తిడి చేశారని, పైగా కాపు సామాజిక తరగతికి చెందిన వ్యక్తి కావడంతో అతని బదిలీకి కుట్ర పన్నారని అన్నారు. ఎన్నికల బదిలీలు సాధారణమని, అయితే అది దీర్ఘకాలికంగా పనిచేస్తున్న ఉద్యోగులకే వర్తిస్తుందని, కేవలం ఆరు నెలలు కూడా తిరగకుండా డీఎస్పీని బదిలీ చేయించడం వెనక వైసిపి కుట్ర ఉందన్నారు. సమావేశంలో హెచ్.గౌరీశంకర్, టీవీ రమణరావు, ఎ.సంపత్ రాయుడు, కె.సునీల్ కుమార్, నరసింహారావు పాల్గొన్నారు.

'కొమ్మాలపాటిని విస్మరించడం తగదు'



ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

పెదకూరపాడు నియోజకవర్గం టిడిపి టిక్కెట్‌ను మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కు ఇవ్వాలని పలువురు టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అమరావతి రోడ్డులోని ఒక కల్యాణ మండ పంలో జరిగిన నియోజకవర్గం నేతల ఆత్మీయ సమావేశంలో టిడిపికి చెందిన స్థానిక నేతలు మాట్లాడారు. 2004 నుంచి కొమ్మాలపాటి టిడిపిలో పూర్తిస్థాయినేతగా పని చేస్తున్న ఆయన్ని విస్మరించడం తగదని నియోజకవర్గంలోని పలువురు ముఖ్య నాయకులు పేర్కొన్నారు. తమ ప్రాంతానికి సంబంధం లేని భాష్యం ప్రవీణ్‌ను ఎంపిక చేయాలనుకోవడం తగదని అన్నారు. కొమ్మాలపాటి 2009, 2014లో ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. 2019లో ఓడిపోయినా నియోజకవర్గంను విస్మరించలేదన్నారు. పార్టీతో ఏమాత్రం సంబంధం లేనివారిని ఎంపిక చేయాలనుకోవడం తగదని ఈమేరకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ పునరాలోచించాలని కోరారు. ఏప్రిల్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కొమ్మాలపాటికే తిరిగి టిక్కెట్ఇవ్వాలని లేదంటే ఫలితాలు తారు మారు అవుతాయని హెచ్చరించారు. పార్టీ సీనియర్ నాయకలు వి.సాంబ శివారెడ్డి, ఎన్.వి.ఎస్.వర ప్రసాద్ (బుజ్జి), ఎస్.నాగేశ్వరరావు, ఏపూరి నాగేశ్వరరావు, బి.రాంగోపాల రావు,చంద్రశేఖరరావు, ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



ప్రజాశక్తి - మేడికొండూరు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సం ఘటన మండల పరిధిలోని పేరేచర్ల ఆరో మైలు సమీపం లోని పెట్రోల్ బంకు వద్ద శుక్రవారం జరిగింది. సత్తెనపల్లి మండలం గుడిపూడికి చెందిన షేక్ జానీ బాషా (32) నూతన వస్త్రాలు కొనుగోలు చేసేందుకని తన స్నేహితుని కారు తీసు కుని గుడిపూడి నుండి గుంటూరు బయలు దేరారు. ఆరో మైలు మూలమలుపు వద్ద వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. గుంటూరు మిర్చి యార్డ్ నుండి అచ్చంపేట వెళుతున్న అశోక్ లైలాండ్ వాహనంపై పడి కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో బాషా అక్కడి కక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి కారు నడుపు తున్న సులేమాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తిని మేడి కొం డూరు పోలీసులు 108 వాహనం సహాయంతో గుంటూరు సమగ్ర ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై మేడికొండూరు సిఐ డి.జయ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు తెలిపారు.



ప్రజాశక్తి-నకరికల్లు

ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీ కొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన గురువారం అర్ధ రాత్రి జరి గింది. ఎస్సై పైడి రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర యాదాద్రి భువనగిరి జిల్లా చీమల కొండూరుకి చెందిన యర్రపల్లి రాజు (28) తమిళనాడు నుండి ఐరన్ రాక్స్ డిసిఎం వాహనంలో తీసు కొని వస్తు న్నాడు. మం డలం లోని అడ్డ రోడ్డు వద్ద గల సాగర్ పవర్ ప్లాంట్ వద్ద ఆగి ఉన్న లారీని ఢీ కొట్టడంతో రాజు అక్కడి కక్కడే మృతి చెందాడు. జల్లిపల్లి సాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలి పారు. పోస్టు మార్టం నిమిత్తం నరసరావు పేట ఏరియా వైద్యశాలకు తరలించారు.



పెండింగ్ బకాయిల కోసం ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎం టి ఎం సి పరిధి లోని వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్ లో ఏపీ జెఏసి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు పెండింగ్ బకాయిల కోసం శుక్ర వారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 2018 సంవత్సరం నుండి డి ఎ బకాయిలు, 2018 నుండి పిఆర్సి బకాయిలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న లీవ్ క్యాష్ మెంట్ బకాయిలు ప్రభుత్వం నుండి రావడంలేదని నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న జడ్పిపిఎఫ్ లోన్స్ , ఏపీ జి డబ్ల్యూ ఓ లోన్లు, క్లోజర్, ఏపీ జి ఎల్ ఐ సి బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు.

పాతపెన్షన్ సాధన కోసం.. రేపు 'చలో విజయవాడ'

ప్రజాశక్తి-క్రోసూరు: సిపిఎస్ రద్దు చేసి పాతపెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకునే వరకు తమ పోరాటం ఆగదని ఈ నెల 18న 'చలో విజయవాడ' సభకు ఎపిసిపిఎస్ఇఎ పిలుపునిచ్చింది. ఈ సభను విజయవంతం చేయాలని కోరుతూ క్రోసూరులోని పలు కార్యా లయాల్లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్‌లో భోజన విరామ సమయంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్క రించారు. సిపిఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పున రుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.పిచ్చయ్య, గౌరవ సలహాదారుడు టి.శరత్ కుమార్, ఎన్. చం ద్రం, వెంకటక్రిష్ణ చంద్ర శేఖరరెడ్డి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కొల్లిపర:** ఈ నెల 18న నిర్వహించ తలపెట్టిన 'చలో విజయవాడ' కార్య క్రమాన్ని విజయ వంతం చేయాలని కోరుతూ కొల్లిపర ఎంఇఒ ఝాన్సీ లత చేతుల మీదుగా 'చలో విజయవాడ, ఓట్ ఫర్ ఓపీఎస్' పోస్టర్ ను విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఎపి సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి రవితేజ మాట్లా డారు. **ప్రజాశక్తి-తాడేపల్లి :** ప్రభుత్వ ఉద్యోగులు ప్రస్తుతం అమలు చేస్తున్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని తాడేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఒపిఎస్ విధానాన్ని అమలు చేయాలని ,పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలని, కొత్త పిఆర్‌సికి ముందుగా ఐఆర్‌ను ప్రకటించాలని నినాదాలు చేశారు.







సిరిపురంలో పూరిగుడిసె దగ్ధం

ప్రజాశక్తి - మేడికొండూరు: మండల పరిధిలోని సిరిపురంలో శుక్రవారం తెల్లవారుజామున పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైన సంఘటన చోటు చేసు కుంది.గ్రామానికి చెందిన అరిటాకుల శివశంకర్, తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి గురువారం రాత్రి 10 గంటల సమయంలో నిద్రపోయారు. తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో ఇంట్లో ఏదో కాలుతున్న వాసన రావడంతో కళ్ళు తెరిచి చూడగా ఇల్లు పూర్తిగా దగ్ధమవుతూ కనపడింది.వెంటనే శివకుమార్ బిగ్గరగా కేకలు వేయగా స్థానికులు కుటుంబ సభ్యులను కాపా డారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియ రాలేదు. పూరి గుడిసెలోని టివి,ఫ్రిడ్జ్,బీరువా కొంత నగదు వస్త్రాలు పూర్తిగా దహనమయ్యాయి.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 1,05,771
మిర్చి ఎగుమతి	: 1,19,963
మిర్చి నిల్వ	: 80,343

మిర్చి ధరలు

రూపాయలలో

334	9,000 - 20,500
నెం.5	10,000 - 19,000
273	8,500 - 19,000
341	9,000 - 20,000
4884	10,000 - 19,000
సూపర్ 10	14,800- 19,500
నాన్ ఎసి	
తేజ	8,000 - 21,000
బడిగి	10,000 - 20,500
దేవనూరు డీలక్స్	9,500 - 20,000
తాలుకాయలు	5,000 - 13,000

బిజెపిని సాగనంపితేనే దేశం ముందుకు

రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనల్లో నాయకులు - పల్నాడు జిల్లా వ్యాప్తంగా గ్రామీణ బంద్ - పట్టణాల్లో నిరసన ప్రదర్శనలు


యడ్లపాడు


చిలకలూరిపేట


మాచర్ల


ముప్పాళ్ల



ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

వ్యవసాయ రక్షణ, కార్మిక హక్కుల కోసం దేశ వ్యాప్త పిలుపులో భాగంగా పల్నాడు జిల్లాలోని పలు గ్రామాల్లో బంద్ పాటించారు. పట్టణాల్లో నిరసన ప్రదర్శనలు చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నాయకులు దుయ్యబట్టారు. ఇందులో భాగంగా **ముప్పాళ్ల** మండలం మాదలలో ప్రధాన రహదారిపై బంద్ చేపట్టారు. మండల కేంద్రమైన యడ్లపాడులో పిఆర్ విజ్ఞాన కేంద్రం నుండి ప్రదర్శనగా బయలుదేరిన కార్యకర్తలు పోస్టాఫీసు మార్గంలో దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయించారు. చిరు వ్యాపారులు ఉదయం నుండే వ్యాపారాలను మూసేసి బంద్‌కు సహకరించారు. మాదలలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, యడ్లపాడులో కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడారు. 3 వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశరాజధాని ఢిల్లీలో రైతులు 14 నెలల పాటు చేసిన పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని, ఆ చట్టాలను రద్దు చేసిందని చెప్పారు. ఈ సందర్భంలో రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తానని, పోరాట కాలంలో చనిపోయిన రైతు కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని, అయితే వాటిని ఇప్పటికీ నెరవేర్చలేదని విమర్శించారు. మరోవైపు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నీరుగారుస్తూ నాలుగు లేవర్ కోడ్‌లు తెచ్చిందని, ఉపాధి హామీ చట్టాలనికి తూట్లు పొడుతోందని మండిపడ్డారు. కార్పొరేట్లకు రూ.లక్షల కోట్లు రాయితీలిస్తూ సామాన్యులపై పన్నులు, ధరల భారం మోపుతోందని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాతోపాటు విభజన చట్టంలోని హామీలను విస్మరించిందని, ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మడంలో భాగంగా విశాఖ ఉక్కునూ అమ్మబూనుకుందని చెప్పారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన మాట్లాడడం లేదని, ఈ నేపథ్యంలో ఈ అన్ని పార్టీలపై ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ, కె.రోశయ్య, వివిధ సంఘాల నాయకులు సిహెచ్.నాగమల్లేశ్వరరావు, సైదాఖాన్, జి.జాలయ్య, ఐ.సత్యనారాయణరెడ్డి, ఎన్.సాంబశివరావు, టి.అమరలింగేశ్వరరావు, కె.నాగేశ్వరావు, టి.బ్రహ్మయ్య, టి.మస్తాన్‌రావు, సాంబశివరావు, ఎన్.తులశయ్య, జి.హరిబాబు, కె.రామారావు, కె.వెంకటరావు, ఎన్.కాళిదాసు, ఎం.పద్మారావు, ఎ.సుబ్బారావు, రైతులు, కార్మికులు పాల్గొన్నారు. **సత్తెనపల్లి**లో స్థానిక పుతుంబాక భవన్ నుండి గార్లపాడు బస్టాండ్ సెంటర్, గడియార స్తంభం సెంటర్ మీదుగా తాలూకా సెంటర్ వరకు ప్రదర్శన చేశారు. తాలూకా సెంటర్లో కౌలురైతు సంఘం మండల అధ్యక్షులు పి.మహేష్ అధ్యక్షతన సభ నిర్వహించగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడారు. స్వామినాథన్‌కు భారతరత్న అవార్డును ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం రైతుల ఆత్మహత్యల నివారణ కోసం గిట్టుబాటు ధర కల్పించాలని స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను తుంగలోతొక్కిందని విమర్శించారు. రైతులు, కౌలు రైతులు, కార్మికుల కష్టాలు, కష్టజీవుల కష్టాలు పోవాలంటే కేంద్రంలోని మోడీని సాగనంపాల్సిందేనని, మోడీకి ప్రత్యక్షంగా, పరోక్షంగా బలపరుస్తున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గద్దె చలమయ్య, సిఐటియు నాయకులు గుంటూరు విజయకుమార్, ఎఐటియుసి నాయకులు ఎన్.వేణుగోపాల్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.మల్లీశ్వరి మాట్లాడుతూ రైతుల రుణాలు మాఫీ చేయాలని, కేరళ తరహా రుణ ఉపశమనం చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల నాయకులు జి.రజని, డి.విమల, జి.ఉమశ్రీ, ఆర్.పూర్ణయ్య, ఐ.లింగయ్య, ఎం.నరసింహారావు, బి.రామారావు, పి.సూర్యప్రకాశరావు, ఎం.వెంకటనారాయణ, జె.రాజ్‌కుమార్, కె.జగన్, బి.వెంకటేశ్వర్లు, సిహెచ్.లక్ష్మీనారాయణ, వీరమ్మ, జె.భగత్ పాల్గొన్నారు. **పిడుగురాళ్ల**లోని తహశీల్దార్ కార్యాలయం నుండి హైలాండ్ సెంటర్ వరకు రైతులు, కార్మికులు భారీ ప్రదర్శన చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే వ్యవసాయాన్ని పండగ చేస్తానని, నిరుద్యోగ సమస్య పారదోలుతామని నమ్మబలికిన మోడీ పాలనలో లక్షన్నర మంది రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని, నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరిగిందని విమర్శించారు. వీటిపై ప్రజల దృష్టి పడకుండా మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందని, దేశాన్ని నిట్టనిలువునా చీలుస్తోందని మండిపడ్డారు. దేశానికి ప్రమాదకరంగా మారిన బిజెపిని, ఆ పార్టీకి అంటకాగుతున్న వైసిపి, టిడిపి, జనసేనను ఓడించాలని కోరారు. ఎఐఎఫ్‌టియు నాయకులు ఎన్.రాంబాబు, సిపిఐ నాయకులు ఎస్‌కె హసన్ మాట్లాడుతూ రైతులు ఢిల్లీలో పోరాటం చేస్తుంటే వారిపై తీవ్ర నిర్బంధకాండకు ప్రభుత్వం పాల్పడుతోందని విమర్శించారు. టి.శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటకృష్ణ, బి.నాగేశ్వరరావు, కె.చెన్నయ్య, సుధాకర్, సుజాత, సరస్వతి, శివలక్ష్మి, బషీర్, రామకృష్ణ, సుందర్‌రావు, కోటిరెడ్డి పాల్గొన్నారు. **రొంపిచర్ల**లో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బంద్ చేశారు. పోస్టాఫీసును మూసేయించారు. ఎస్.వెంకటేశ్వరరాజు, బి.నాగేశ్వరరావు, సత్యనారాయణరాజు, పి.రామిరెడ్డి, ఎస్.తిమ్మరాజు, ఎం.మధుసూదనరావు, హుస్సేన్ పాల్గొన్నారు. **దాచేపల్లి**లో ప్రదర్శన చేశారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కె.వెంకట్రావు, సిపిఐ నాయకులు హుస్సేన్ మాట్లాడారు. ఎం.రమ ణారెడ్డి, వి.వెంకటరెడ్డి, మురళి కృష్ణారెడ్డి, సత్యనారాయణ, ఎల్.శాంతి, రామయ్య, నాగరాజు, భాస్కర్‌రావు, ఆనందకుమార్, నవజ్యోతి, వెంకటేశ్వరరావు, జానీ పాల్గొన్నారు. **నకరికల్లు**లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ పంటలకు మద్దతు ధరలు కల్పించి వ్యవసాయాన్ని, రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలని, ఏడాదికి 200 పని దినాలు కల్పించి రోజు కూలి రూ.600 ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. నాయకులు పిచ్చారావు, ఇ.అప్పిరెడ్డి, లక్ష్మారెడ్డి, కోటేశ్వరరావు, ఎ.వెంకటేశ్వర్లు, ఎస్.రామాంజి నాయక్, జి.చిన్ని, పిడిఎం జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, జి.కుమారి, మంగమ్మ, జి.బాల, మాణిక్యరావు పాల్గొన్నారు. **చిలకలూరిపేట** పట్టణంతోపాటు మండలంలోని వేలూరు, కమ్మవారిపాలెం, ఎండుగంవారిపాలెంలో బంద్ పాటించారు. చిలకలూరిపేటలో ఎన్ఆర్‌టి సెంటర్‌లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నుంచి రిజిస్ట్రార్ కార్యాలయం, రథం సెంటర్, గడియారం స్తంభం మీదుగా కళామందిర్ సెంటర్ వరకు కార్మికులు, రైతులు భారీ ప్రదర్శన చేశారు. వివిధ పార్టీలు, సంఘాల నాయకులు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఢిల్లీలో రైతులపై జరుగుతున్న నిర్బంధాన్ని నిరసిస్తూ మానవహారంగా ఏర్పడ్డారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, విదేశాల్లోని నల్ల ధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాలోల వేస్తామని నమ్మించిన మోడీ తన పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారని, కార్పొరేట్లకు మరింతగా దోచి పెడుతున్నారని విమర్శించారు. నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు, పి.వెంకటేశ్వర్లు, ఎం.రాధాకృష్ణ, బి.శంకర్రావు, ఎన్.కాళిదాసు, ఎన్.సుబ్బాయమ్మ, పి.రామారావు, ఎస్.బాబు, ఎం.విల్సన్, బి.కోటానాయక్, టి.ప్రతాప్‌రెడ్డి, ముత్తయ్య, బి.భగత్‌సింగ్, సిహెచ్.నిర్మల, వరహాలు, గౌస్ పాల్గొన్నారు. **అచ్చంపేట**లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు మాట్లాడారు. వివిధ సంఘాల నాయకులు ఆర్.వెంకటేశ్వర్లు, ఆర్.నాగేశ్వరరావు, కె.గోపికృష్ణారెడ్డి, వి.ఫ్రాన్సిస్, కె.నాగ సంధ్య, పుష్పలత పాల్గొన్నారు. **క్రోసూరు**లో నిరసన ప్రదర్శన చేశారు. జి.రవిబాబు మాట్లాడారు. **కారంపూడి**లో బంద్ పాటించారు. సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడారు. సంఘాల నాయకులు ఎస్.శ్రీనివాస్‌రావు, కె.వెంకట శివయ్య, ఐ.శ్రీనివాసరావు, సుభాని, ఎన్.వెంకటేశ్వర్లు, సూర్య హనుమంతరావు, జె.కోటేశ్వరావు, సైదాబి, రామ్మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, సుబ్బారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు. **మాచర్ల** పట్టణంలో వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన, బస్టాండ్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ డాక్టరు వై.రామచంద్రారెడ్డి, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్, నాయకులు బి.మహేష్, సిపిఐ ఏరియా, పట్టణ కార్యదర్శులు ఎం.శ్రీనివాసరెడ్డి, బాబురావు, సిటియు నాయకులు అబ్రహం లింకన్ మాట్లాడారు. **వినుకొండ** పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్లో మానవహారంగా ఏర్పడ్డారు. ఎఐటియుసి వినుకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి యు.రాము సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి మాట్లాడారు. నాయకులు ఎస్.సైదా, పి.లాల్‌ఖాన్, బి.సాగర్ బాబు, పి.వెంకటేశ్వర్లు, రామారావు, వందనం, పవన్ కుమార్, శశి కుమార్, షేక్ కిషోర్, బి.వెంకటేశ్వర్లు, ముని వెంకటేశ్వర్లు, రంజాన్ బి, నాసర్ బి, ఫిరోజ్ పాల్గొన్నారు. **అమరావతి**లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. బి.సూరిబాబు, బి.రామకృష్ణ, ఎం.శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వర్లు, కె.చెన్నకేశవరావు, మోదిన్‌వలి, నవీన్, బి.రామయ్య, ఉదయ్ శేఖర్, రాంబాబు, ఎన్.రవికుమార్, ఎస్.విజయ్, బి.విశ్వనాథం పాల్గొన్నారు.


పిడుగురాళ్ల



వినుకొండ


అమరావతి


సత్తెనపల్లి


క్రోసూరు


అచ్చంపేట


రొంపిచర్ల


దాచేపల్లి


నకరికల్లు


కారంపూడి


మంగళగిరిలో


కొలనుకొండ వద్ద నిరసనలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి


తాడేపల్లిలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు, దయా రమాదేవి

కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

నిరసన కార్యక్రమాల్లో వక్తలు - జిల్లాలో గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె విజయవంతం

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్ : నిరంకుశత్వంగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, ఆంధ్రప్రదేశ్ ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి డిమాండ్ చేశారు. శుక్రవారం గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, కొలనుకొండ జాతీయ రహదారి వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు తలపెట్టిన రైతాంగ,పారిశ్రామిక కార్మిక బంద్ సందర్భంగా రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన, మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని, విద్యుత్ బిల్లు రద్దు చేయాలని, దేశ సరిహద్దులో రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నప్పటికీ, నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని ఆమె విమర్శించారు. ఈనెల 13వ తేదీ నుండి నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతు సంఘాలు, రైతులు, కార్మికులు, కార్మిక సంఘాలు గ్రామీణ పారిశ్రామిక బందుకు పిలుపునిచ్చాయని ఆమె తెలిపారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతన చట్ట ప్రకారం 26 వేలు వేతనం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, కనీస మద్దతు ధర చట్టం చేయాలని , కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న, రైతుల పై, కార్మికుల పై దేశ సరిహద్దులో రణరంగం మాదిరిగా నరేంద్ర మోడీ ప్రభుత్వం రబ్బర్ బుల్లెట్ గుల్ల వర్షం కురిపిస్తూ, బాష్ప వాయువు ప్రయోగిస్తూ, రైతులను, కార్మికులను నిర్బంధిస్తుందని ఆమె అన్నారు. ఇప్పటికే 60 మంది రైతులు గాయాల పాలయ్యారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వంకాయలపాటి శివ నాగరాణి మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయకుండా, వ్యవసాయ కార్మికులు ఉపాధి కార్మికుల పొట్ట కొట్టేందుకే నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆమె అన్నారు. దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ పనులను నిలిపివేస్తూ, ఉపాధి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆమె మండిపడ్డారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అప్పలస్వామి, నాయకులు కాట్రగడ్డ శివన్నారాయణ, అమ్మిశెట్టి రామారావు, కంచర్ల జేమ్స్, సిఐటియు నాయకులు గోపాలం శంకర్రావు, మేకల డేవిడ్, చౌక్కా మరియదాస్, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి :కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంభిస్తోన్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి డిమాండ్ చేశారు. తాడేపల్లిలో ఆటో, లారీ, పారిశ్రామిక కార్మిక ప్రదర్శన ఇండియన్ ఆయిల్ కంపెనీ ఫిల్లింగ్ స్టేషన్ వద్ద ఆమె ప్రారంభించి మాట్లాడారు. అక్కడ నుంచి కార్మిక కర్షకులు పెద్ద సంఖ్యలో తాడేపల్లి తహాశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అక్కడ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, బి.వెంకటేశ్వర్లు, కొట్టె కరుణాకరరావు, చిన్నారావు, ఎన్.దుర్గారావు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు. కార్మిక కర్షక ర్యాలీకి మద్దతుగా సాయంత్రం ప్రకాష్ నగర్‌లోని సిఐటియు కార్యాలయం నుంచి అంబేద్కర్ బొమ్మ సెంటర్ వరకు అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు ప్రదర్శన నిర్వహించారు.


కొల్లిపరలో


తుళ్లూరులో

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరిలో సిఐటియు, ఏఐటీయూసీ, ఏఐఎఫ్ టు యు, ఐ ఎన్ టి యు సి, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళగిరిలో భారీ ర్యాలీ జరిగింది. ర్యాలీ పాత బస్టాండ్ సెంటర్ నుండి ప్రారంభమై కొత్త బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, దేవస్థానం రోడ్డు, గాలిగోపురం మీదగా మెయిన్ బజార్, సాదు సోడా సెంటర్, మిద్ది సెంటర్, డిగ్రీ కాలేజీ మీదగా గౌతమ్ బుద్ధ రోడ్డుకు చేరుతుంది. మిద్దె సెంటర్లో మానవహారం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏబీవీ ప్రసాద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణంలో గల అన్ని ప్రభుత్వ కార్యాలయాలను మూసి వేయించారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, జెవి రాఘవులు, వివి జవహర్లాల్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, సిఐటియు నాయకులు వై కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : చిన్న కాకాని గ్రామంలో రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బ్యాంకులు, సచివాలయాలు పోస్ట్ ఆఫీస్ సంస్థలు మూసి వేయించి గ్రామంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, వి. పూర్ణయ్య జి బాబు వరప్రసాద్,కార్మికులు పాల్గొన్నారు. నూతక్కిలో సిపిఐ, సిపిఎం, పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో గ్రామీణ బందు నిర్వహించారు. బ్యాంకులను పోస్ట్ ఆఫీస్ లను ఇతర కార్యాలయాలను మూసివేయించారు. ఈ సందర్భంగా నాయకులు వల్లూరు భారతి మాట్లాడారు. ఆత్మకూరు నిరసన కార్యక్రమంలో నాయకులు మొసలి పకీరయ్య, చిన్న తిరుపతయ్య, జాలాది జాన్ బాబు, ఉద్దంటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.కాజలో బంద్ కార్యక్రమంలో నాయకులు కుమార స్వామి, నిర్మల, కోటేశ్వరి, విజయ, సుమ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మేడికొండూరు:**మేడికొండూరులో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైర గాని శ్రీనివాసరావు, నాయకులు బి రామకృష్ణ ప్రసంగించారు. **ప్రజాశక్తి - చేబ్రోలు :** చేబ్రోలులో కచేరి సెంటర్ నుండి తహాశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, నాయకులు సిహెచ్ హనుమంతరావు, ఎస్‌కె మస్తాన్ వలి పాల్గొన్నారు. **ప్రజాశక్తి తెనాలి :** పట్టణంలో ఆల్ ఇండియా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ మెయిన్ రోడ్డు, గాంధీ చౌక్, బోస్ రోడ్డు మీదుగా కొనసాగింది. నిరసన ర్యాలీలో లారీ డ్రైవర్స్, అటో డ్రైవర్స్, మినీ ట్రక్కు డ్రైవర్స్, రవాణా రంగంలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాడి భావి సెంటర్లో నిర్వహించిన సభలో సీఐటీయూ జిల్లా నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు షేక్ కరీం, షేక్ హుస్సేన్ వలి ఎస్. కిషోర్ రాజు, షేక్ ఇమామ్ సాహెబ్ తది తరులు పాల్గొన్నారు **ప్రజాశక్తి - ఫిరంగిపురం :**ఫిరంగిపురంలో ఆర్టీసీ బస్టాండ్ నుండి సొలస బస్ స్టాండ్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి శ్రీనివాసరావు ప్రసంగించారు. **ప్రజాశక్తి-గుంటూరు :** రైతుల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని, దేశ వ్యాప్త గ్రామీణ సమ్మెకు మద్దతుగా భోజన విరామ సమయంలో గుంటూరులోని ఎల్ఐసి ఉద్యోగులు వారి కార్యాలయాల వద్ద సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించారు.అమరావతి రోడ్డులోని ఎల్ఐసి కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి ఐ.వెంకట్రావు ప్రసంగించారు. కార్యక్రమంలో యూనియన్ డివిజన్ సంయుక్త కార్యదర్శి వి.వి.కె.సురేష్, ఆర్‌విఎస్ శ్రీనివాస్, జె.రాజేంద్రప్రసాద్, సిహెచ్.మదుబాల, డి.ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - పెదకాకాని :**పెదకాకాని తాసిల్దార్ కార్యాలయం నుండి పెదకాకాని సెంటర్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. పెదకాకాని సెంటర్ అంబేద్కర్ బొమ్మ వద్ద ఏఐటీయూసీ జిల్లా కోసె అధికారి పుప్పాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి రంగారెడ్డి, రైతు కూలి సంఘం జిల్లా నాయకులు దానబోయిన భాస్కరరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంతేటి యలమందరావు ప్రసంగించారు. **ప్రజాశక్తి - తుళ్లూరు:** రాజధాని తుళ్లూరులో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు.ర్యాలీకి అమరావతి రైతులు, మహిళలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం రవి ప్రసంగించారు. **ప్రజాశక్తి - తాడికొండ :** తాడికొండలో వామపక్ష పార్టీల ఆధ్వర్యలో నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు చింతల భాస్కరరావు, కె పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి - పెదనందిపాడు :**పెదనందిపాడులో పాతబస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన నిరసనలో నాయకులు డి రమేషబాబు, కె వెంకట శివరావు, ఎం వెంకటేశ్వర్లు ప్రసంగించారు. **ప్రజాశక్తి-దుగ్గిరాల:** దుగ్గిరాల లో శుక్రవారం బంద్ నిర్వహించారు. . అంతకుముందు స్థానిక గ్యాస్ కంపెనీ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జెట్టి బాలరాజు, వై స్టాలిన్, ఎం నాగమల్లేశ్వరరావు ఎన్ యోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - కొల్లిపర :** పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో కొలిపర గ్రామ పురవీధుల్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు .కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ములకా శివసాంబిరెడ్డి ప్రసంగించారు.


కాజలో


మేడికొండూరులో


నూతక్కిలో



ఫిరంగిపురంలో



చేబ్రోలులో


దుగ్గిరాలలో


పెదకాకానిలో


పెదనందిపాడులో


తాడికొండలో


తెనాలిలో


చినకాకానిలో


ఆత్మకూరులో



గుంటూరులో గ్రామీణ బంద్‌కు సంఘీభావం తెలియజేస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

వైసిపికి కౌన్సిలర్ మదార్‌సాహెబ్ రాజీనామా

ప్రజాశక్తి - మాచర్ల



పార్టీలో సరైన గుర్తింపు లభించటం లేదంటూ వైసిపి కౌన్సిలర్ మదార్‌సాహెబ్ వైసిపి పార్టీకి శుక్రవారం రాజీ నామా చేశారు. మదార్ సాహెబ్ ఆయన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ పేరుకే కౌన్సిలర్‌గా ఉంటున్నానని, తమకు ఎటువంటి అధికారాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన అనుచరులతో మాట్లాడి టిడిపిలో చేరే అంశాన్ని త్వరలో ప్రకటిస్తానని చెప్పారు.

డబుల్ ఎంట్రీలు తొలగించాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు

ఓటర్ల జాబితాలో డబుల్ ఎంట్రీలను తప్పనిసరిగా తొలగించాలని పెదకూరపాడు తాసిల్దార్ జీవిగుంట ప్రభాకర్ రావు కోరారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యా లయంలో బి ఎల్ ఓ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరణించిన వారి ఓట్లను తొలగించాలని, ఎవరైనా బి ఎల్ వో లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.



క్షతగాత్రులను పరామర్శిస్తున్న అరవిందబాబు, బ్రహ్మారెడ్డి

దాడిలో గాయపడిన టిడిపి కార్యకర్తలకు పరామర్శ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఒక వైపు బిసిల పక్షపాతి ప్రభుత్వం అని చెప్తూనే మరో వైపు టిడిపికి చెందిన బిసి కార్యకర్తలపై వైసిసి వర్గీయులు దాడికి పాల్పడడం ఏంటని బిసిల కపట ప్రేమ చూపుతున్న వైసిపికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమని మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. పాత కేసులు నేపథ్యంలో గురు వారం గురజాల కోర్టులో హాజరై తిరిగి దుర్గి మండలం జంగమహేశ్వరపురం వెళుతున్న టిడిపి కార్యకర్తలు గాజుల అంజి, పాశం రాజు, గుమ్మ శ్రీను లపై వైసిపి వర్గీయులు దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నం చేశారని జూలకంటి మండిపడ్డారు. నరసరావుపేటలోబ్ ఒక ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను టిడిపి నరసరావుపేట ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో కలిసి ఆయన పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అరవిందబాబు మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్షతగాత్రులను గురజాల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ యరపతినేని శ్రీనివాసరావు పరామర్శించారు.

ప్రజాశక్తి - మాచర్ల

మాజీ మంత్రి, వైసిపి నాయకులు నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్ధి అనిల్‌కుమార్ యాదవ్ మాచర్ల వచ్చిన రోజే గిఫ్ట్‌గా యాదవ్ సామాజిక వర్గంపై దాడులు చేయటం వైసిపి నాయకుల ఆరాచకత్వానికి పరాకాష్ట అని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి విమర్శించారు.. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం దుర్గి మండలంలో వైసిపి నాయకులు టిడిపికి చెందిన యాదవ సామాజిక వర్గం వారిపై దాడి చేసి వారిని చంపే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు సహకారం అందిస్తుండటం వలనే వైసిపి నాయకులు మాచర్ల నియోజకవర్గంలో దాడులు చేస్తున్నట్లు ఆరోపించారు.

విఆర్‌ఎల నుండి రూ.16 కోట్లు నిర్ధాక్షణ్యంగా వసూలు

- సమస్యలపై స్పందించకుంటే 20 తర్వాత సమ్మె
- 18, 19, 20 తేదీల్లో విజయవాడలో రిలేదీక్షలు



తహశీల్దార్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న విఆర్‌ఎలు, నాయకులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

విఆర్‌ఎలకు ఇచ్చిన హామీలను విస్మరించడంతోపాటు రూ.16 కోట్ల డిఎను నిర్ధాక్షిణ్యంగా ప్రభుత్వం తిరిగి వసూలు చేసిందని విఆర్‌ఎల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగి సాహెబ్ అన్నారు. తెలంగాణలో విఆంఎలకు పే స్కేల్ అమలవుతోందని, ఏపీలోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక పండరిపురంలోని ఏలూరు సిద్ధయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం సమావేశం పి.ఆనంద్‌కుమార్ అధ్యక్షుతన శుక్రవారం నిర్వహించారు. బందిగి సాహెబ్ మాట్లాడుతూ రూ.500 డిఎను 2018లోనే పెంచినా అమలు చేయలేదన్నారు. విఆర్‌ఎల వద్ద వసూలు చేసిన రూ.300 డిఎకు మరో రూ.200 కలిపి మొత్తం రూ.500 ఇవ్వాల్సి ఉండగా అది చెయ్యక పోగా ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి రూ.500 డిఎను పెంచుతామనడం దారుణమన్నారు.

అర్హులైన విఆర్ ఎలకూ ప్రమోషన్లు ఇవ్వడం లేదని, ఖాళీ లను భర్తీ చేయడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారానికి ఈ నెల 18, 19, 20 తేదీల్లో విజయ వాడలో రిలేదీక్షలు చేసి అధికారులకు విన్నవిస్తామని, అప్పటికీ స్పందన లేకుంటే 20వ తేదీ తర్వాత సమ్మె చేస్తామని ప్రకటించారు. ఇదిలా ఉండగా పలువురు విఆర్‌ఎలు తమ సమస్యలను సమా వేశంలో ఏకరవుపెట్టారు. చిలకలూరిపేట తహశీల్దార్ కార్యాలయానికి 20 ఏళ్లుగా వాచ్‌మెన్ లేకపోవడంతో రాత్రి వేళల్లో తామే వాచ్‌మెన్‌గా ఉండాల్సి వస్తోందని డి.అంజయ్య వాపోయారు. అధికారులకు టీలు తేవడం, వారు తిన్న భోజనం ప్లేట్లు కడగడంతోపాటు బాత్‌రూంలో సబ్బులు, బ్రెష్‌లు కూడా తామే పెట్టాల్సి వస్తోందని మరో మహిళా విఆర్‌ఎ ఆవేదనకు గురయ్యారు. సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాబ్ చార్టులో లేని పనులను విఆర్‌ఎలతో చేయించకూడదన్నారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో సూపరింటెండెంట్ మస్తాన్‌వలికి వినతిపత్రం ఇచ్చారు.

మెగా డీఎస్సీ కోసం మంత్రి కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



మంత్రి అంబటి రాంబాబు కార్యాలయాన్ని ముట్టడించిన ఎన్ఎస్‌యుఐ , యూత్ కాంగ్రెస్ నాయకులు

డిఎస్సీ పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను మభ్యపెడుతున్నాడు ఎన్ఎస్ యుఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు గంటా గోపి అన్నారు. మెగా డిఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో నాయకులు సత్తెనపల్లి లో మంత్రి అంబటి రాంబాబు కార్యాలయాన్ని శుక్రవారం ముట్టడించారు. రాష్ట్రంలో 25వేలు టీచర్ పోస్టులు ఖాళీగా ఉండగా కేవలం 6వేల పోస్టులు కు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేశారని. యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న 25వేలు టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి అంబటి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనికి ప్రతిగా వైసిపి నాయకులు కార్యకర్తలు నినాదాలు చేయటంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. అరుపులు కేక లతో దద్దరిల్లింది. వైసిపి కార్యకర్తలు కొంతమంది ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకుల పై దాడికి పాల్పడ్డారు. పోలీసులు రంగంలోకి దిగి ఎన్ఎస్‌యుఐ నాయకులను యూత్ కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈక్రమంలో పోలీసులకు నాయకులకు మధ్య తోపులాట జరిగింది. ముట్టడి కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్క రామా రావు, యువత కాంగ్రెస్ పల్నాడు జిల్లా ఉపా ధ్యక్షులు పవన్ తేజ్,ఎన్ ఎస్‌యు ఐ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు నాగూర్ పాల్గొన్నారు

'అంబటి రాంబాబు క్షమాపణ చెప్పాలి'

యూత్ కాంగ్రెస్ నాయకులపై తన అనుచరులతో దాడి చేయించిన మంత్రి అంబటి రాంబాబు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. పోలీసుల అదుపులో వున్న యూత్ కాంగ్రెస్ ,ఎన్ ఎస్ యు ఐ నాయకులను కాంగ్రెస్ నాయకుల శుక్రవారం పరామర్శించారు. వైసిపి కార్యకర్తల దాడిలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పల్నాడు జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు గంటా గోపిని పరామర్శించారు. ఈసందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ,నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు అంబటి రాంబాబుకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళుతుండగా వైసిపి గుండాలు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్య క్షులు గంటా గోపి పై పోలీసులు విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచారని అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పై విచక్షణారహితంగా దాడి చేశారని,పోలీసులు కూడా మంత్రి అను చరులకు వత్తాసు పలుకుతూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని ఆరోపించారు. గంటా గోపికి దెబ్బలు తగలడం వలన పోలీసు సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ రాంబాబు తన అనుచరులతో దాడి చేయించడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు.

ఎన్నికల సన్నద్ధతపై సీఈవో సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



సమీక్షలో ఎస్పీ, జాయింట్ కలెక్టర్, డిఆర్వో

విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లు , డిఈఓలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష సమావేశం నిర్వహించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ సమీక్షలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి, డిఆర్వో వినాయకం పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్లు శ్రీదేవి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 'తిరుమల' విద్యార్థినిలకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



ఉద్యోగాలు సాధించిన విద్యార్థినిలతో కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు

కోయంబత్తూరుకు చెందిన ఫేస్ ప్రెప్ కంపెనీ పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామ పరిధిలోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల కు చెందిన 24 మంది విద్యార్థినులు ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధులు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో వివిధ బ్రాంచ్ ల నుండి మొత్తం 253 విద్యార్థులు పాల్గొనగా వివిధ రకాల ఇంటర్వ్యూలలో ప్రతిభ చాటిన 24 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశారన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు వార్షిక వేతనం రూ 3.06 లక్షలు చెల్లించనట్లు కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారన్నారు. అభినందన సభలో విద్యార్థులను అభినందించారు.



ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బంది గురి చేసే ల్యాండ్ టైటలింగ్ చట్టం 2023 ను వెంటనే రద్దు చేయాలి సత్తెనపల్లి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కొల్లా వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారం నాటికి ఏడోవ వ రోజుకు చేరాయి. రిలే దీక్షా శిబిరాన్ని కొల్లా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. న్యాయవాదులు బి.ఎల్.చిన్నయ్య, సిహెచ్ బాబురావు, యు.విద్యాసాగర్‌రెడ్డి, ఎ.నాగార్జున, జి.పవన్, న్యాయవాద గుమస్తా శ్యాముల్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

నూరు శాతం ఫలితాలే లక్ష్యం

ప్రజాశక్తి-ఈపూరు

పదవ తరగతి లో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని నరసరావుపేట డిప్యూటీ డీఈఓ కె వేణుగోపాలరావు అన్నారు. మండలంలోని కొచ్చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించి పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేశారు.

సమస్యల పరిష్కారం కోసం నిరసన

ప్రజాశక్తి-ఈపూరు



ప్రభుత్వం మొండి వైఖరి వీడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ ఎన్జీవోస్ అసో సియే షన్ ఈపూరు అధ్యక్షులు ఎస్ రామారావు అన్నారు. మం డలంలోని మండల పరిషత్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ, ఆరోగ్యశాఖ ఉద్యోగులు భోజన విరా మ సమయంలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఐ ఆర్, డిఎ బకాయిలు,డిఏ, పిఆర్‌సి అరియర్స్, సరెండర్ లీవ్, ఏపీజిఎల్‌ఐ బకాయిలు మొదలైన డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యోగులు నినదించారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీ వోస్ నాయకులు కె రవికుమార్, ఇన్చార్జి ఓపిఆర్డి వెంకటేశ్వర్లు, రవికుమార్, పాల్గొన్నారు.0

నేడు మంగళగిరి ఆటోనగర్‌లో

వీవర్‌శాల ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి చేనేత ప్రముఖులు, ఏపీ ఎన్నారై టీడీపీ సభ్యులు, రోటరీ క్లబ్ మరియు టాటా తనేరా కలిసి చేస్తున్న ప్రయోగమే మంగళగిరి ఆటోనగర్‌లో నిర్మించిన వీవర్‌శాల అని టిడిపి నాయకులు తెలిపారు. శనవారం ఉదయం 10.30 గంటలకు మంగళగిరి ఆటోనగర్‌లో నిర్మించిన వీవర్‌శాల ప్రారంభోత్సవానికి టాటా తనేరా, సీఈఓ అంబుజ నారాయణ, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి పాల్గొంటారని తెలిపారు.



ప్రపంచ పాంగోలిన్ దినోత్సవం

ప్రజాశక్తి మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ తూర్పు కనుమల వైల్డ్ లైఫ్ సొసైటీ సహకారంతో శుక్రవారం మంగళగిరిలోని అరణ్య భవన్‌లో ప్రపంచ పాంగోలిన్ (అలుగు) దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అటవీ శాఖ అధికారి చిరంజీవి చౌదరి మాట్లాడుతూ ప్రపంచ పాంగోలిన్ దినోత్సవం ద్వారా అలుగు జీవులను రక్షించడానికి ఒక అవకాశం అని అన్నారు. అక్రమ వేట కారణంగా ఈ అద్భుతమైన అలుగు జీవుల సంఖ్య ఆసియా మరియు ఆఫ్రికాలో వేగంగా తగ్గుతుందని అన్నారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి ఏకే నాయక్, అటవీ శాఖ వైల్డ్ లైఫ్ సొసైటీ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాంగోలిన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ సందర్శించి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో అండ్ అసిస్టెంట్ కమిషనర్ అన్నపురెడ్డి రామకోటిరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

రామకోటిరెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారిగా పనిచేస్తున్న అన్నపురెడ్డి రామకోటిరెడ్డికి దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గా ఉద్యోగోన్నతి పొందిన సందర్భంగా శుక్రవారం స్థానిక భగీరథ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామకోటిరెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు, ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, జూట్రు ఏడుకొండలు, కటారి విష్ణుమూర్తి, గండికోట అచ్చయ్య, రాజారావు, దుంపల సోములు, నంద్యాల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ అనూష సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - మంగళగిరి :మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో రోగులకు విశిష్ట సేవలు అందిస్తూ, జిల్లాలోని అర్బన్ హెల్త్ సెంటర్లలో అత్యధికంగా ఓపి రోగులకు సేవలందించినందుకు రిపబ్లిక్ డే రోజున జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసా పురస్కారం అందుకున్న హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ అనూష ను శుక్రవారం స్థానిక మలేరియా సబ్ యూనిట్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి ఏ శ్రీమన్నారాయణ డాక్టర్ అనూష ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యవృత్తిలో పట్టుదల, అంకితభావంతో రోగులకు సేవలు అందిస్తూ చిన్న వయసులోనే అందరి మన్ననలు పొందటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ మలేరియా సూపర్వైజర్లు సాగర్, సైదులు, వాసు, నరసింహారావు, మూర్తి, హెల్త్ సెంటర్ సూపర్వైజర్ జయలక్ష్మి, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమనేత జీకే రామారావుకు ఘన నివాళి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - మంగళగిరి :ఉద్యమ నాయకులు జీకే రామారావు అని ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు అన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు, మంగళగిరి పెన్షనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జీకే రామారావు ఐదవ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మంగళగిరి పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో సభ జరిగింది. ఈ సభకు పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి గోపిరెడ్డి అధ్యక్షతన సభలో లక్ష్మణరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రామారావు అనేక ఉద్యమాల్లో పాల్గొని అనేక సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న ఉద్యోగుల హక్కులను, పెన్షనర్స్ హక్కులను నేటి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు బి వీరాంజనేయులు, నిర్మల విద్యాసంస్థల డైరెక్టర్ వివి ప్రసాద్, కే వీరాంజనేయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తొలుత జీకే రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

క్వారీ తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి తెనాలి



అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

మహాశివరాత్రిని పురస్కరించుకుని చేబ్రోలు మండలం వడ్లమూడి క్వారీ వద్దగల బాలకోటేశ్వర స్వామి ఆలయం తిరునాళ్ల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, దేవాదాయ శాఖ, అగ్నిమాపకం, ఆరోగ్య, రవాణా శాఖ తదితర విభాగాలకు చెందిన అధికారులతో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా గుంటూరు తెనాలి వయా నారాకోడూరు మార్గంలో నిత్యం రద్దీగా ఉంటుందని ఈ నేపథ్యంలో వాహనాల రాకపోకల మళ్లింపు, వాహనాల నిలుపుదల, ఆలయ ప్రాంగణంలో యాత్రికుల సౌకర్యార్థం తీసుకోవాల్సిన చర్యలు, హెల్త్ క్యాంప్, పోలీసుల బందోబస్తు, అగ్నిమాపక చర్యలపై ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలను అధికారులు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. సమావేశంలో చేబ్రోలు తహశీల్దార్ ఇ రమాదేవి, డిఎల్పిఒ జి స్వరూప రాణి, క్వారీ ఇఒ రాము, ఆర్టిసి డిపో మేనేజర్ ఎ రాజశేఖర్, ఆర్టీవో కె ప్రసాద్, జిల్లా ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు, చేబ్రోలు సీఐ, ఎస్ఐ, మండల పరిధి పంచాయతీ సెక్రెటరీలు, విఆర్వోలు, సబ్ కలెక్టర్ కార్యాలయ కార్యనిర్వహణాధికారి కె జయ జయరావు పాల్గొన్నారు.

కెఎల్‌యులో మిషన్ లెర్నింగ్ టెక్నాలజీ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్



ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయా పరిశోధనల సంస్థలు, విశ్వవిద్యాలయాలలోని పరిశోధ కులు చేసిన పలు రకాల పరిశోధనా పత్రాలను సేకరించి వాటన్నింటిని 8 అద్యాయాలతో కూడిన పుస్తకాన్ని శుక్రవారం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ కెఎస్.జగన్నాథరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర జలాల క్రింది భాగంలో సంచరించే వాహనాలకు చెందిన సమాచారాన్ని సేకరించడంతో పాటు వాటిని నియంత్రించే విధంగా మెషినర్ లెర్నింగ్ టెక్నాలజీ అభివృద్ధి చెందిందన్నారు. ఆ దిశగా ఇండియాలో పలు యూనివర్శిటీలకు చెందిన పరిశోధనా అధ్యాపకులతో పాటు చైనా. పెరూ, దక్షిణ కొరియా, వియాత్నం వంటి దేశాలలో ఉన్న ఆయా విశ్వ విద్యాలయాలలో ఉన్న పరిశోధకులు ఈ అంశంపైన విస్తృత స్థాయిలో పరిశోధనలు చేశారని అన్నారు. ఈ పుస్తకాన్ని రూపొందించడానికి కెఎల్ యులోని సిఎస్ ఇ అధ్యాపకులు డాక్టర్ కొల్లా బాను ప్రకాష్, వియాత్నంకు చెందిన టెన్ అన్ ట్రాన్, సింగపూర్ కు చెందిన యువాన్ సికె టాన్, ఇండియాకు చెందిన సుబ్రతా చౌదరీ లు ఎడిటర్ లు గా వ్యవహించినట్లు ఆయన పేర్కొన్నారు. డాక్టర్ కొల్లా బానుప్రకాష్ మాట్లాడుతూ బి.టెక్, మెరైన్ ఇంజినీరింగ్, కంట్రోల్ సిస్టం ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఛాన్సులర్ డాక్టర్ జి. పార్థసారధి వర్మ, , డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కే. సుబ్బారావు, లైఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.బుచ్చినాయుడు తదితరులు పాల్గొన్నారు.

'మంగళగిరిని దోచుకోవడానికి వచ్చారా?'

ప్రజాశక్తి మంగళగిరి

అమరావతికి ముఖద్వారమైన మంగళగిరిని దోపిడీకి కేంద్రంగా మార్చేందుకు ఏ-2 విజయసాయిరెడ్డి చిల్లర దొంగల్ని వెంటేసుకుని తిరుగుతున్నారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విమర్శించారు. మంగళగిరి నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆమె మీడియాతో మాట్లాడారు. చిల్లర రాజకీయాలు చేసే గంజి చిరంజీవిని, ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే కాండ్రు కమలను ప్రజలు ఆదరించే పరిస్థితి లేదన్నారు. మంగళగిరిలో ఓటమి ఖాయమని తెలిసి కూడా బీసీలకు సీటిచ్చామంటూ వైసీపీ నాయకులు హడావుడి చేస్తున్నారని అన్నారు. విశాఖను రాజధాని అంటూ అక్కడ వేలాది ఎకరాల భూముల్ని గజదొంగ జగన్ రెడ్డి, ముసలి దొంగ విజయసాయిరెడ్డి కొల్లగొట్టారని, ఇప్పుడు మంగళగిరిలోని దేవాదాయ భూములు, పేదల భూములపై కన్నేశారని ఆరోపించారు. గుండిమెడ, పెదకొండూరులో ఇసుకను అక్రమంగా బొక్కేస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికలలో నారా లోకేష్ ను భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు గెలిపించనున్నారని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఊట్ల దుర్గామల్లేశ్వరి, మాజీ కౌన్సిలర్ కాటబత్తుని నిర్మల పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ బి శేషన్న శుక్రవారం పరిశీలించారు. 12,13,14,15 వార్డులలో పర్యటించిన ఆయన చెత్త సేకరణ విధానాన్ని గమనించారు. అక్కడక్కడ గుట్టలుగా ఉన్న వ్యర్థాలను పారిశుధ్య కార్మికుల ద్వారా తొలగింపజేశారు. అలాగే పలువురు వ్యాపారుల ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారు. లైసెన్సులు విధిగా రెన్యువల్ చేయించుకోవాలని వారికి సూచించారు. షాపుల నుంచి వెలువడే వ్యర్థాలను చెత్త సేకరణ వాహనాలకు అందించాలని కోరారు. అనంతరం బోస్ రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జూనియర్ కళాశాల, చినరావూరు వాసిరెడ్డి లక్ష్మి పతి మున్సిపల్ ఎలమెంటరీ స్కూల్ లో గల పోలింగ్ బూత్లను పరిశీలించారు. పోలింగ్ బూత్ లో కనీస మౌలిక వసతుల కల్పనకు సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఏసిపి 2 ఎల్ సుబ్బారావు, ఏఇ చైతన్య, శానిటరీ ఇన్స్పెక్టర్ ఏ రామచంద్రరావు, వార్డు సచివాలయాల శానిటరీ సెక్రటరీలు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని పోలకంపాడు, సాయినగర్, ఉండవల్లిసెంటర్, ఇఎస్ఐ ఆస్పత్రి ప్రాంతం, కెఎల్‌రావు కాలనీ, సీతానగరం, ఆశ్రమం రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఇ సత్యనారాయణ, ఎఇ షణ్ముకరావు ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



సీన్ వివరిస్తున్న సినీ దర్శకుడు దిలీప్ రాజా

అంగలకుదురులో బాబూ జగ్జీవన్‌రామ్ బయోపిక్ చిత్రీకరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సినీ దర్శకుడు దిలీప్ రాజా స్వీయ దర్శకత్వంలో చిత్రీకరిస్తున్న "బాబూజి" చిత్రంలో సన్నివేశాన్ని తెనాలి అంగలకుదురు గ్రామంలో శుక్రవారం చిత్రీకరించారు. బీహార్ రాష్ట్రం ఛంద్వా గ్రామంలో ఒక దళిత మహిళ గొంతు ఎండిపోయి చెరువులోని మంచినీళ్ళు తాగటం చూసిన ఠాకూర్ అనుచరులు ఆమెను చెట్టుకు కట్టేసి ముంతలో పోసిన మూత్రాన్ని తాగించిన సన్నివేశాన్ని దిలీప్ రాజా వివరించారు. వందేళ్ళ క్రితం బీహార్ రాష్ట్రంలోని చాంద్వా గ్రామంలో జరిగిన యదార్ధ ఘటనను చిత్రీకరించినట్లు తెలిపారు. ఇందులో దళిత మహిళ బాధితురాలు పాత్రలో బాలీవుడ్ నటి నిఖిత రావు నటించగా ఠాకూర్ అనుచరులుగా ఎర్రబాబు, కూచిపూడి పులి నటించారన్నారు. పలువురు జూనియర్ నటీనటులు రచ్చబండ సన్నివేశంలో పాల్గొన్నారన్నారు. కార్యక్రమంలో చేబ్రోలు ఎంపిపి సాహితి కిరణ్ , బిజెఆర్ కమిటీ అధ్యక్షుడు మేకల సురేష్, బాబూ, జగజ్జీవన్ రామ్ కమిటీ సభ్యులు కొక్కిలిగడ్డ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



ఏకలవ్య కాలనీలో ఫ్రైడే డ్రైడే ర్యాలీ

ప్రజాశక్తి తెనాలి :పురపాలక సంఘ పరిధిలోని నందుల పేట ఏకలవ్య కాలనీలో శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ నీటి నిల్వలు దోమల అభివృద్ధికి నిలయాలని, ప్రజలు ఇంటి ఆవరణలో వ్యర్థాలు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వలతో దోమలు వృద్ధి చెంది మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, మెదడువాపు, జికా వైరస్ వంటి వ్యాధులు వ్యాప్తి ప్రమాదం ఉందన్నారు. ఇంటింటికి దోమల నియంత్రణ అవగాహన కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎ కోటయ్య, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె హెలెన్ నిర్మల, వైద్య సిబ్బంది సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, ఎ బాలచంద్రమౌళి, ఎస్ ఉమాకాంత్, వి పున్నారెడ్డి, డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జర్నలిస్టులు నిరంతరం శ్రమించాలి

ప్రముఖ సంపాదకులు నార్ల కుమార్తె కొల్లి శారద

ప్రజాశక్తి - గుంటూరు



భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభానికి ఆద్యులైన జర్నలిస్టులు ప్రస్తుత పరిస్థితిలో ఆరోగ్యకర సమాజ ఉన్నతికి పెద్దల స్ఫూర్తి, నిరంతర శిక్షణలతో శ్రమించాలని ప్రముఖ సంపాదకులు నార్ల వెంకటేశ్వరరావు కుమార్తె, గుంటూరు నగరపాలక సంస్థ తొలి మహిళా చైర్‌పర్సన్, ఉడా తొలి మహిళా చైర్పర్సన్ కొల్లి శారద పిలుపునిచ్చారు. నార్ల 39వ వర్ధంతి సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర ప్రెస్ అకాడమీ గవర్నింగ్ కౌన్సిల్ మాజీ సభ్యుడు, ఏపీయూడబ్ల్యూజే నాయకుడు నిమ్మరాజు చలపతిరావు వారి నివాస గృహంలో నార్ల చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ రాఘవాచారి ప్రెస్ అకాడమీ నేతత్వంలో ఇటీవల వెలువడిన ప్రముఖ సంపాదకుల జీవిత చరిత్రలతో కూడిన గ్రంథాన్ని శారదకు అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గుంటూరు అర్బన్ కమిటీ ఈసీ మెంబర్ బి పరశ్యామ్ ఉన్నారు.

కిడ్నీ రోగులకు మెరుగైన చికిత్సలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రిలో నెఫ్రాలజీ వార్డులో కిడ్నీ రోగులకు నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో వైద్య సేవలు అందిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. శుక్రవారం డయాలసిస్ వార్డును ఆయన పరిశీలించారు. వార్డులో నెలకున్న అపరిశుభ్రత పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పనికిరాని వస్తువులను సూపరింటెండెంట్ దగ్గరుండి బయటకు తీసి వేయించారు. నాట్కో అధినేత నన్నపనేని వెంకయ్య చౌదరి నెఫ్రాలజీ వార్డును ఎంతో అందంగా తీర్చి దిద్ది రోగులకు అందుబాటులో తీసుకుని వస్తే సిబ్బంది మాత్రం వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. నెఫ్రాలజీ వార్డు లో రక్తాన్ని శుద్ధి చేసే అయిదు (డయాలసిస్) పరికరాలను అందుబాటులో ఉంచామని అందుకు అవసరమైన రోగులకు డయాలసీస్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అవసరాన్ని బట్టి గాస్ట్రో ఎంట్రారాలజి తో పాటు మిగతా విభాగాల వైద్యులు కూడా వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. నెఫ్రోప్లస్ విభాగం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కనీసం వారి వార్డులో ఆక్సిజన్, వెంటిలేటర్‌లు అందుబాటులో ఉండటం లేదన్నారు. లూజు మోషన్స్ ఉన్న రోగులకు నెఫ్రాలజీ వార్డులో వైద్య సేవలు అందిస్తున్నామని అయన చెప్పారు. రోగుల ఆరోగ్య క్షేమాల గురించి తెలుసుకుంటూ వైద్యులను అప్రమత్తం చేశారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ యమ ఓ డాక్టర్ సతీష్ కుమార్, నెఫ్రాలజీ హెచ్ ఓ డి డాక్టర్ శివరామకృష్ణ , నర్సింగ్ సూపరింటెఒడెంట్ ఆశ సజని పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ



ప్రజాశక్తి-గుంటూరు : వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ మెకానికల్ విభాగం విద్యార్థి గరిగిపాటి ఫధ్వీరాజుకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ శుక్రవారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. పృధ్వీరాజు 'ప్రిపరేషన్, క్యారక్టరైజేషన్ అండ్ కంపుటేషనల్ మెషినింగ్ స్టడీస్ ఆన్ అల్యూమినియం సిలికాన్ 7- సిలికాన్ కార్బైడ్ కాంపోసైట్' అనే అంశంపై పరిశోధన చేశారని, అతనికి వర్సిటీ మెకానికల్ విభాగం పూర్వ ప్రొఫెసర్ కే.బాలమురుగన్ గైడ్‌గా వ్యవహరించారన్నారు.

కళ్లం కాలేజీకి సిస్కో నెట్‌వర్క్ పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు : కళ్లం ఇంజినీరింగ్ కాలేజికి బెంగుళూరుకు చెందిన అంతర్జాతీయ నెట్‌వర్క్ కంపెనీ ప్రతిష్టాత్మక గుర్తింపు ఇచ్చింది. సిస్కో నెట్ నెట్ అకాడమీ ద్వారా ప్రతి ఏటా దేశంలోపలు ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులకు వివిధ టెక్నాలజీలపై ఇంటర్న్‌షిప్‌లు అందించటం జరుగుతుందని, ఈ సంవత్సరం సైబర్ సెక్యూరిటీ నెట్‌వర్క్‌పై అత్యధికంగా ఇంజినీరింగ్ విద్యను అభ్యశిస్తున్న కళాశాలలకు ప్రతిభా పురస్కారాలు అందచేశారని, దేశం మొత్తంమీదా 20 కళాశాలలకు ఈ పురస్కారాలు అందించగా, అందులో కళ్లం కాలేజి ఉండటం గర్వకారణమని కాలేజి చైర్మన్ కళ్ళం మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ యం.ఉమాశంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి, ఉపాధి కల్పన విభాగాధిపతి డాక్టర్ పిఎల్.మాధవరావు అభినందనలు తెలిపారు.



సిస్కో కంపెనీ అందించిన అవార్డును ప్రదర్శిస్తున్న కాలేజి చైర్మన్ తదితరులు



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

చిప్స్ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు


ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు ఫార్మసీ కాలేజిలో ఎపిసోర్స్, చెన్నై వారు బి.ఫార్మసీ, ఫార్మా డి విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. మొత్తం 55 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక ఆదాయం రూ.2.5లక్షల ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, సెక్రెటరీ డాక్టర్ సిఎన్.శ్రీనివాస్, ట్రెజరర్ రాయపాటి గోపాలకృష్ణ అభినందనలు తెలిపారు.

18న శ్రీవైష్టవి హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక కాకాని రోడ్డులోని, బిఎస్ఎన్ఎల్ కార్యా లయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవైష్టవి హాస్పిటల్ ఈనెల 18న ప్రారంభిస్తున్నట్లు ప్రముఖ మూత్రపిండ వైద్యనిపుణులు, హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ కిలారి సునీల్ కుమార్, డాక్టర్ చంద్ర రాధికారాణి తెలిపారు. శుక్రవారం అరండల్‌పేటలోని ఓ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హాస్పిటల్ ప్రారంభోత్సవ బ్రోచ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద పడకలతో అన్ని రకాల అధునాతన వైద్య సదుపాయాలతో రూపుదిద్దినట్లు చెప్పారు. అన్ని రకాల ట్రామా, పాలీ ట్రామా, ఎమర్జెన్సీ, బర్న్, పెయిన్ మేనేజ్‌మెంట్ తదితర చికిత్సలకు అందించనున్నట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని హాజరై ప్రారంభిస్తారన్నారు. పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్, కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డి, మేయర్ కావటి మనోహర్‌నాయుడు, నగర కమిషనర్ కీర్తి చేకూరి, సీనియర్ వైద్యులు డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణయ్య, సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ తదితరులు పాల్గొంటారని తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణలో సి.రవీంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వైద్యులు సునీల్‌కుమార్, రాధారాణి తదితరులు

ప్రజారోగ్యంలో ఫార్మాసిస్టుల పాత్ర కీలకం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

సమాజంలో దినదినాభివృద్ధి చెందుతున్న వివిధ రకాల రోగాలను నియంత్రించే క్రమంలో ప్రజారోగ్యాన్ని కాపాడటానికి ఫార్మాసిస్టుల పాత్ర ఎంతో విలువైనదని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార బి.కరణ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలోని ఫార్మసీ కళాశాలలో జరుగుతున్న జాతీయ సదస్సు రెండవ రోజు విజయవంతంగా ముగిసింది. ముగింపు సభలో ఆచార్య కరుణ మాట్లాడుతూ ఫార్మసిస్టులు రోగులకు అందించే ఔషధాల్లో దుష్ప్రభావాలు తక్కువగా ఉండే విధంగా చూసుకోవాలని, అందుకు తగిన మోతాదులో ఔషధాలను తయారు చేయాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన రెక్టార్ ఆచార్య పి. వరప్రసాద్ మూర్తి మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టులు వెన్నెముక వంటివారని ప్రశంసించారు. రెండవ రోజు సదస్సులో రాజస్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మాధురి చాలెంజస్ అండ్ అడ్వాన్సస్ ఇన్ డ్రగ్ డెలివరీ అనే అంశంపై ప్రసంగించారు. వివిధ రకాల పాలిమర్స్ ను ఉపయోగించి హైడ్రోజెల్ టెక్నాలజీ ద్వారా ఔషధాల పనితీరును, వ్యవధిని పెంచవచ్చునని అన్నారు. ఆయుష్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి. వెంకటేశ్వర్లు ఆయుర్వేద మందుల తయారీ పరిశోధనలో ఆధునిక పద్ధతులు వాటి నిబంధనలు గురించి వివరించారు. 985 ఆయుర్వేదిక్ ఫార్ములేషన్ రోగ నివారణకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. సదస్సులో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, పరిశోధకులకు ధ్రువ పత్రాలను అందజేశారు. సెమినార్ డైరెక్టర్ డాక్టర్ ఎం. గాయత్రి రమ్య, సెమినార్ నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ప్రమీలరాణి విశ్వవిద్యాలయ ప్రత్యేక విదుల అధికారి ప్రొఫెసర్ కే. సునీత, ఫార్మసీ బి ఓ ఎస్ చైర్మన్, చిప్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య విద్యాధర, కే .వెంకటరమణ ప్రసంగించారు.



నేడు, రేపు గుంటూరు జిల్లా బాలోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక హిందూ కాలేజిలో నేడు, రేపు నిర్వహిస్తున్న గుంటూరు జిల్లా బాలోత్సవంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బాలోత్సవం అధ్యక్షులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఒక ప్రకటనలో కోరారు. మొదటిరోజు వెస్ట్రన్ డ్యాన్సీ, ఫ్యాన్సీడ్రస్, మిమిక్రీ, ఏకపాత్ర స్కిట్, శాస్త్రీయ సంగీతం, పద్య పఠనం, స్పెల్‌బి, డ్రాయింగ్, కాలియోగ్రఫీ, మట్టితో బొమ్మలు తయారీ ఉంటాయన్నారు. అలాగే 18వ తేదీ శాస్త్రీయ నీత్యం, జానపద నృత్య, దేశభక్తిగేయాలు, వ్యాసరచన, పొట్రేట్, క్విజ్, కొల్లేజ్, మ్యాప్ పాయింటింగ్, కథ చెబుతాను, కోలాటం ఉంటాయని తెలిపారు.పాల్గొన్న విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందచేస్తామని బాలోత్సవం ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్ తెలిపారు.

క్లైయిమ్‌లు సక్రమంగా పరిష్కరించేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు :జిల్లాలో ఓటరు జాబితాకు సంబంధించిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో సక్రమంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్‌రెడ్డి రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్‌మీనాకు తెలిపారు. శుక్రవారం సచివాలయం నుంచి ముఖేష్ కుమార్ మీనా ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ఏర్పాట్లు , ఓటరు దరఖాస్తుల పరిష్కారం, భద్రత అంశాలపై జిల్లా కలెక్టర్లు , ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్పీ తుషార్‌దూడీ జేసీ జి.రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్, ట్రైనీ ఎస్పీ మనోజ్‌హెగ్డే, డిఆర్ఒ పెద్ది రోజాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాకు సంబంధించి ఫారం -6 , 7 , 8 దరఖాస్తులను పెండింగ్ లేకుండా క్షేత్రస్థాయిలో సక్రమంగా విచారించేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈఆర్ఓ లు పరిష్కరించేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నా మన్నారు. పోలింగ్ పర్సన్స్‌కు సంబంధించి ఉద్యోగుల వివరాలను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం డేటా బేస్‌లో నమోదు చేయటం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ తుషార్ దూడీ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ , రాష్ట్ర , పంచాయితీ రహదారులపై 11 ప్రాంతాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీములకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రాధమికంగా 368 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు గుర్తించడం జరిగిందన్నారు. సమావేశంలో ఆర్డిఓ శ్రీఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు : ఓటర్ల తుది జాబితా అనంతరం అందిన మార్పు, చేర్పు, తొలగింపుల దరఖాస్తులను బూత్ లెవల్ అధికారులు(బిఎల్ఓ)లు ప్రత్యేక శ్రద్ధతో వెరిఫికేషన్ చేయాలని, బిఎల్ఓల నుండి అందిన ఫారాలను వేగంగా ప్రాసెస్ చేయడానికి వార్డు ఎడ్యుకేషన్ కార్యదర్శులను కేటాయించాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి ఎన్నికల విభాగ అధికారులకు తెలిపారు. శుక్రవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో ఓటర్ల తుది జాబితా అనంతరం అందిన వివిధ ఫారాలు, వాటి పరిష్కారాల పై సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు.బిఎల్ఓలకు కేటాయించిన ఓటర్ల వివరాలు తుది జాబితాలో సక్రమంగా వచ్చే వరకు తమదే భాద్యత తీసుకునేలా సూపర్వైజరి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. బిఎల్ఓలు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, కేంద్రంలో మౌలిక వసతులపై సూపర్వైజరి అధికారి, ఏఈఆర్ఓలకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఒక్కో నియోజకవర్గానికి 22 మంది సెక్టోరల్ అధికారులు, 22 మంది రూట్ అధికారులను నియమిస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఏఈఆర్ఓలు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, కె.వెంకట లక్ష్మీ, ప్రదీప్ కుమార్, ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ అండ్ జెసిలో ముగిసిన కొలరిడో

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు తమ విజ్ఞానం, వినోదాత్మకత, క్రీడల్లో తమ నైపుణ్య ప్రతిభను చాటుకునేందుకు తమ కళాశాల వేదిక కావటం గర్వకారణంగా ఉందని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కళాశాల 39 వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని రెండ్రోజులపాటు 'కొలరిడో-2024' పేరుతో జరుగుతున్న టెక్నికల్, సాంస్కృతికం, క్రీడల విభాగాల జాతీయ స్థాయి పోటీలు శుక్రవారం ముగిశాయి. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వేలాది మంది విద్యార్థులు హాజరై వివిధ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు మొత్తం రూ.5లక్షల ప్రోత్సాహక బహుమతులను, సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా కాలేజి సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మారుతున్న ఆధునిక టెక్నాలజీని జయించే క్రమంలో విద్యార్థుల్లో నెలకొన్న పోటీలో ఇటువంటి పోటీలు వారికి శారీరక, మానసిక ఉత్సాహాన్ని నింపడంతో పాటుగా నూతన పరిచయాలు, ఆనంద అనుభూతిని కలుగజేస్తాయని పేర్కొన్నారు. బహుమతుల ప్రధానోత్సవంలో విడుదలకు సిద్ధంగా వున్న నూతన తెలుగు చలన చిత్రం 'సిద్దార్ద్ రాయ్' చిత్ర బృందం కళాశాలను సందర్శించి సందడి చేసింది. విద్యార్థులతో తమ చిత్ర అనుభవాలను పంచుకొంటూ వారితో కలిసి డాన్స్ చేసి ఉత్సాహపరిచారు. సినిమా హీరో, హీరోయిన్‌లు దీపక్ సరోజ్, తన్వీ నేగి, చిత్రబృందాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ సత్కరించారు. నేడు జరిగే కళాశాల 39వ వార్షికోత్సవానికి ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ ఎడ్వైజర్ ప్రొఫెసర్ వజ్జా సాంబశివరావు , సినీ హీరో తొట్టెంపూడి గోపీచంద్ పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమాల్లో కళాశాల డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాస రావు, కన్వీనర్ డాక్టర్ పొన్నం కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న కాలేజి కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ తదితరులు

చలపతి ఫార్మసీలో ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ సహకారంతో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం-1 వారు వారం రోజులపాటు జరిగే స్పెషల్ క్యాంప్‌ను శుక్రవారం ప్రారంభించారు. మొదటి రోజు లాం గ్రామంలో బాలికా విద్యపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ స్పెషల్ క్యాంప్‌ను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు, పంచాయతీ సెక్రెటరీ ఇ.శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ ఆఫీసర్ డాక్టర్ జి.నాగరాజు పాల్గొన్నారు.



లాంలో బాలికా విద్యపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు